SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 249
విజయవాడ, సోమవారం 13-12-1965 THE ANDHRA PATRIKA MORNING 4 పుటలు : 8 పైసలు

నాల్గవప్రణాళికలో నాగార్జునసాగర్ పనిపూర్తి: ప్రధాని ఆశాభావం

ధనాభావం బాధలేకుండా వుంటే ఆలస్యం అయ్యేది కాదని వివరణ

ప్రాజెక్టు: ప్రధాని ఆశ

(ఆంధ్రపత్రిక ప్రత్యేకప్రతినిధి)

నాగార్జునసాగర్ హిల్‌కాలనీ, డిసెంబర్ 12: నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రాంతంలోని రైతులు యదార్థమైన ప్రయోజనాలు పొందేటట్లుగా, ఈ ప్రాజెక్టు సాధ్యమైనంత స్వల్ప కాలంలో పూర్తి కాగలదని ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

విజయవిహార్ అతిథి గృహంలో "విజిటర్స్" పుస్తకంలో ప్రధాన మంత్రి ఈ అభిప్రాయాన్ని వ్రాశారు. ఆయన ఇలా వ్రాశారు: "నాగార్జునసాగర్ ప్రాజెక్టు భారీ నీటిపారుదల ప్రాజెక్టులలో ఒకటి. దాని నిర్మాణం ఇంకా సాగుతోంది. దానిని పూర్తి చేయడంలో చెప్పుకో తగిన జాప్యం జరిగింది. "అన్ని జాప్యాలు' నిరోధించ బడగలవని, త్వరలో ప్రాజెక్టు పూర్తి కాగలదని ఆశిస్తున్నాను, ధైర్యాన్ని కోల్పోకుండా కృషి సాగించిన ప్రభుత్వానికి, ఇంజనీర్లకు, టెక్నీషియన్‌లకు నా అభినందనలు."

విశాఖపట్నంలో ప్రధాని సోమవార కార్యక్రమం రద్దు

విశాఖపట్నం, డిసెంబర్ 12: ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి సోమవారం ఉదయం ఇక్కడ రేవులో ఇనుపఖనిజాన్ని వోడలలోకి ఎగుమతి చేసే ఆధునిక యంత్రానికి ప్రారంభోత్సవం చేసే కార్యక్రమం రద్దు అయింది. ప్రధానమంత్రి సింహాచల దేవాలయం సందర్శన కార్యక్రమం కూడా రద్దు అయింది.

ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి రేపు ఉదయమే ఢిల్లీ వెడతారు. (స్వ. వి)

ఇంజనీర్ల, కార్మికుల కృషికి శాస్త్రి అభినందనలు


(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి) విజయపురి (ఉత్తరం) డిసెంబర్ 12;

దేశంలో ప్రస్తుతం ఆహారధాన్యాల ఉత్పత్తి పెంపొందవలసిన అవసరం దృష్ట్యా, నాగార్జునసాగర్ (ప్రాజెక్టు నిర్మాణం రెండవ, మూడవ) ప్లాన్లలో పూర్తి చేసేందుకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక నిర్ణయాన్ని తీసికోవలసి ఉన్నదని ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నాగార్జునసాగర్ వద్ద జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో పేర్కొన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి ఇంజనీర్లు, టెక్నీషియన్లు, కార్మికులు చేసిన కృషిని ప్రధానమంత్రి ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సందర్భంలో చేసిన కృషిని శ్రీ శాస్త్రి ప్రశంసించి, వచ్చే ప్రణాళికలో ఈ ప్రాజెక్టు పూర్తికాగలదని ఆశాభావం వెలిబుచ్చారు. అవసరమైన నిధులు, విదేశీ మారక ద్రవ్యం సమకూర్చబడినట్లయితే ప్రాజెక్టు నిర్మాణం జాప్యం జరిగేదికాదని ప్రధానమంత్రి పేర్కొన్నారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా, ఈ ప్రాజెక్టు శీఘ్రంగా పూర్తి చేయడం అవసరమని ఆయన వక్కాణించారు.

పాకిస్తాన్‌తో యుద్ధం గురించి ప్రధాన మంత్రి ప్రస్తావించి గౌరవప్రదమైన శాంతిని తాను ఆకాంక్షిస్తున్నానని చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిచేయడానికి సమృద్ధిగా నిధులు కేటాయించబడగలవని ఆశాభావం వ్యక్తపరిచారు.



నాయకులపై ప్రశంసా రచనలు

ప్రధాని మందలింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబర్ 12: "బహదూర్‌నామా" అన్న శీర్షికతో తమ నాయకత్వాన్ని శ్లాఘిస్తూ 62 పద్యకుసుమాలను ఇక్కడ ఒక కార్యక్రమంలో తనకు సమర్పించినందుకుగాను, కార్యక్రమ నిర్వాహకులను ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిమందలించారు.

ఇట్లా పద్యకుసుమాలను సమర్పించే పద్ధతిని తాము గట్టిగా వ్యతిరేకిస్తున్నాననీ, నాయకుల జీవితకాలంలో వారిని పొగడుతూ గ్రంథాలు ప్రచురించినట్లయితే వారిలో గర్వం [illegible] ందని ప్రధానమంత్రి అన్నారు.

ఇటువంటి పాటలను క్షమిస్తున్నాననీ, ఉత్తరోత్తరా ఇలాంటి ప్రచురణలను స్వీకరించననీ, ఆయన స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి 56 వ జన్మదినోత్సవ సందర్భంగా ఆయన గౌరవార్థం ప్రచురించబడిన ఒక సంపుటాన్ని ఆవిష్కరిస్తూ ప్రధానమంత్రి ఈ భావాలు వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ కార్యవర్గం ఎన్నికలు వాయిదా

కామరాజ్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 12: ప్రస్తుతం ... వచ్చే సార్వత్రిక ఎన్నికల వరకు ఆ పదవుల లోనే ఉండ గలరని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజు నిన్న ఇక్కడ తెలియ జేశారు.

ఎ. ఐ. సి. సి. నుంచి బ్లాకు స్థాయి వరకు పార్టీ ఎన్నికలను వాయిదా వేయాలన్న కార్యవర్గం నిర్ణయాన్ని పురస్కరించుకొని కార్యవర్గానికి, అఖరుకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పదవికి కూడా ఇప్పుడు ఎన్నికలు జరుగవని ఆయన చెప్పారు.

ప్రాదేశిక సమగ్రత రక్షణకు భారతదేశ కృతనిశ్చయం

రాజమండ్రిసభలో ప్రధాని ప్రకటన: 1 1/2 లక్షల గ్రాముల బంగారం శాస్త్రికి సమర్పణ

(స్వకీయ విలేఖరి) రాజమండ్రి, డిసెంబరు 12:

భారత ప్రాదేశిక సమగ్రతను విదేశీ దురాక్రమణనుండి పరిరక్షించుకొనేందుకు సకల చర్యలూ తీసుకోవటం జరుగుతుందని, దానికై ప్రజలు ఎటువంటి త్యాగాలకైనా సిద్ధపడాలనీ యిక్కడ జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అన్నారు.

2 లక్షల మంది హాజరయిన ఈ బహిరంగ సభలో 30 నిముషాలసేపు ప్రసంగిస్తూ మన రక్షణ సటిష్ఠతను పెంపొందించుకునేందుకు ఇది తగిన సమయమని, దీనికై ప్రతివారు కష్టపడి కృషి చెయ్యాలని ప్రధాని అన్నారు.

ప్రధానికి జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వి. కృష్ణంరాజు, శాసనసభ ఛీఫ్‌విప్ శ్రీ సుబ్బరాజు పుష్పమాలలు వేశారు.

దేశ భద్రతకు ముప్పు ఏర్పడిన తరుణంలో ప్రధాని శాస్త్రి అత్యంత సముచిత నిర్ణయం గైకొన్నారని, ప్రజలందరూ ఒకే వ్యక్తిగా సంఘటితమై ప్రధానికి అండగా ఉన్నారని శ్రీ శాస్త్రికి స్వాగతం చెబుతూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. ... బంగారాన్ని బాండ్లలో పెట్టుబడిగా ముఖ్యమంత్రికి ప్రధాని సమర్పించారు. ఇది గాక జాతీయ రక్షణనిధికి సేకరించిన 5 లక్షల రూపాయలనుకూడ ప్రధానికి సమర్పించారు.

రాజమండ్రిలో ప్రధానికి లభించిన అఖండ స్వాగతానికి ముఖ్యమంత్రి తమ హర్షం వెలిబుచ్చారు.

గోదావరిపై రెండవ రైలు రోడ్డు వంతెనను మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి ప్రధానికి కృతజ్ఞత తెలియజేస్తూ ఈ వంతెన నిర్మాణానికి అవసరమైన సహాయాన్ని కేంద్రం అందజేయాలని అభ్యర్థించారు.

తాష్కెంటులో పాక్ అధ్యక్షునితో తాము జరిపే చర్చ గురించి శ్రీ శాస్త్రి ప్రస్తావించి భారత, పాకిస్తాన్ దేశాల మధ్య స్నేహం సద్భావం పెంపొందాలని పాక్ నాయకులు భావిస్తుంటే మనం ఎంతో సంతోషించగలము దానికై కృషిచేయగలము అయితే ఒకవేపు సమావేశం జరగాలని ప్రతిపాదిస్తూనే, మరొకవైపు అతిక్రమణలు జరుపుతున్న పాక్ చిత్తశుద్ధిని శంకించవలసి ఉన్నది అని అన్నారు.

... దేశంలో నిరుద్యోగం రూపుమాపాలని, దారిద్ర్యం నిర్మూలించాలనీ, నవ సమాజం నిర్మించాలనీ, గత పదిహేను సంవత్సరాలుగా మనం కృషి చేస్తున్నాం. దానివలన కొంతవరకు రక్షణ కృషినికూడ విస్మరించటం జరిగింది అని ప్రధాని పేర్కొన్నారు.

మన రెండు పొరుగు దేశాలతోను సత్సంబంధాలు నెలకొల్పుకొనాలని పండిత నెహ్రూ విశేష కృషి సలిపారు. అయితే రెండు పొరుగు దేశాలు చైనా పాకిస్తాన్‌లు భారత్‌ను వెూవ పుచ్చి దురాక్రమణకు పూనుకొన్నాయి. భారతదేశం అభివృద్ధిచెందకుండా చేయాలనే లక్ష్యముతో ఆ రెండు దేశాలు తీవ్ర స్థితిని కల్పిస్తూనే ఉన్నాయి. అయితే దేశ ప్రాదేశిక సమగ్రతను పరిరక్షించుకుంటూనే అభివృద్ధి ప్రణాళికలను కొనసాగించి తీరాలి.

భారత్‌పై దురాక్రమణ జరిపితే ఈ దేశములో అల్లకల్లోలం చెలరేగుతుందని పాకిస్తాన్ భ్రమించింది. అయితే జరిగింది అందుకు పూర్తిగా వ్యతిరేకం. అమెరికానుండి సంపాదించుకొన్న ఆధునిక ఆయుధాలతో భారత్‌ను వోడించవచ్చునని భావించిన పాకిస్తాన్‌కు యుద్ధరంగంలో మరపురాని వోటమి సంభవించింది. మనదేశంపై బాంబులు వేయాలని వారి విమానాలు ప్రయత్నించాయి. మన విమానాలు వాటిని పడగొట్టి ఘనత సంపాదించు... కున్నాయని శ్రీ శాస్త్రి అన్నారు.

మన రక్షణ దళాల వీరోచిత పోరాటాన్ని ప్రధాని ఘనంగా కొనియాడారు.

పోతరాజుకు ప్రధాని ప్రశంస

ఎన్నో శత్రు విమానాలను కూల్చిన హవల్దార్ పోతరాజును ప్రధానితమ ప్రసంగంలో ప్రశంసించారు. ఇటువంటి 'రాజు'లు మన రక్షణ దళాలలో అనేకమంది ఉన్నారు. వీరు యుద్ధరంగంలో విశేషమైన ధైర్యసాహసాలను ప్రదర్శించారు. వీరి వీరోచిత కృత్యాలవలన నే ప్రజలలో ఆత్మవిశ్వాసం పెరిగింది అని ప్రధానిచెబుతూ, మనం సదా అప్రమత్తతతోనే ఉండాలి, విశ్రాంతి ప్రస్తుతం పనికిరాదు అని పేర్కొన్నారు.

"యుద్ధంలో కోల్పోయిన ఆయుధాల తిరిగి మనం సమకూర్చుకోవాలి. రైతు, కార్మికుడు వ్యవసాయ పారిశ్రామిక ఉత్పత్తిలో తమతమ పాత్రలను చక్కగా నిర్వహించాలి. నాకు ప్రజలలో పూర్తినమ్మకం

(మిగతా 3 వ పేజీలో)

విల్సన్ అయూబ్ చర్చలు

లండన్, డిసెంబరు 11: పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్, నేటి రాత్రి శ్రీ హెరాల్డ్ విల్సన్ తన గౌరవార్థం ఇచ్చిన విందు సందర్భంలో బ్రిటిష్ ప్రధానితో విస్తృతమైన చర్చలు జరిపారు.

ఇది నేడు వారిరువురి మధ్య జరిగిన రెండవ సమావేశం. అయితే ఈ చర్చల సారాంశాన్ని గురించి వెల్లడించడానికి బ్రిటిష్, పాకిస్తాన్ అధికారు లిరువురూ వ్యతిరేకించారు.

ఆయూబ్‌ఖాన్ విల్సన్‌లు నేటి ఉదయం గంటసేపు చర్చలు జరిపారు. అయూబ్‌ఖాన్‌కు పాక్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో, వాణిజ్య మంత్రి శ్రీ గులాంఫరూక్వి, లండన్‌లో పాకిస్తాన్ హైకమిషనర్ శ్రీ అఘాకిలాకిలు ఈ చర్చలలో సహకరించారు. శ్రీ విల్సన్‌కు విదేశాంగ మంత్రి శ్రీ స్టీవర్ట్, కామన్వెల్తు వ్యవహారాల మంత్రి శ్రీ బాటమ్లీలు సహకరించారు.

విల్సన్—అయూబ్ చర్చల అనంతరం శ్రీ స్టీవర్ట్, శ్రీ బాటమ్లీలు రెండు గంటలసేపు భుట్టో, ఫరూక్విలతో చర్చలు జరిపారు.

నాగార్జున సాగర్‌కు 50 కోట్లు సహాయం అవసరం: ప్రధాని శాస్త్రికి శ్రీసుబ్బారెడ్డి విజ్ఞప్తి

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 12: ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖామంత్రి శ్రీ ఏ సి. సుబ్బారెడ్డి ప్రధానమంత్రికి నాగార్జునసాగర్‌కు రూ. 50 కోట్లు వచ్చే కొద్దిఏళ్లలో కేంద్రం సహాయంచేస్తే పని త్వరగా పూర్తి అవుతుందని విన్నవించారు

వారు నాగార్జున సాగర్ గురించి ప్రధాన మంత్రికి ఇంకా ఇలా తెలియ జేశారు;

"ఈ ఏడాది మరి రు. 2 కోట్లు ఆర్థిక సహాయం కేంద్రం చేయాలి. వచ్చే ఏడు మరి 12 కోట్ల రూపాయలు, ఆపై రెండేళ్లలో రు 18 కోట్లు సహాయం చేయాలి ఆ కట్టలపై తలుపులకు రెండు కోట్లు ఇవ్వాలి.

ఈ విధంగా చేస్తే 1966 జూన్‌కు 5 లక్షం 79 వేల ఎకరాలు, రెండులక్షల యకరాలలో రెండవ పంట వస్తుంది.

1967 లో 8½ లక్షల యకరాలు, ఆరు లక్షల ఎకరాలలో రెండవ పంట వస్తుంది, 1968 లో 11 లక్షల ఎకరాలు, రెండవ పంటలో 11½ లక్షం ఎకరాలు వస్తుంది, 1969 లో 2 లక్షల 50 వేల ఎకరాలు 11½ లక్షలు రెండవ పంట వస్తుంది. అప్పుడు దక్షిణాదిలో ఆహార ధాన్యాల కొరత పూర్తిగా తగ్గుతుంది. 'పోతే గుంటూరు ఛానల్‌కు 60 లక్షల రూపాయలు కేంద్రం అప్పు ఇవ్వాలి. 1967 జూన్‌కు 24 వేల యకరాలు సాగులోకి తెస్తాము కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అప్పు యిచ్చి ఆహార ధాన్యాల చెల్లింపు రూపములో ఈ అప్పు తీర్చుకుంటుందని నిన్నాము. ఆ పథకంక్రిందనే దీనికి సహాయం చేయవచ్చును. రు 13 కోట్లు పోచంపాడుకు కేంద్రం సహాయం చేస్తే 1968 జూన్‌లో రెండున్నర లక్షల ఎకరాలు సాగుచేస్తాము."

—:o:—

ఢిల్లీ-కైరోల మధ్య పెకింగ్ అడ్డుపుల్ల

న్యూఢిల్లీ, డిసెంబరు 12:

జెట్ విమాన ఇంజన్ల తయారీ విషయంలో అరబ్ రిపబ్లిక్—భారత్‌ల మధ్య సహకారానికి అడ్డు తగలడానికి చైనా యత్నిస్తున్నట్టు దౌత్యవర్గాలద్వారా ఇక్కడకు అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

తన స్వప్రయోజనం కోసం ఈజిప్షియన్ జెట్ విమాన ఇంజన్ల తయారీ కర్మాగారాన్ని ఉపయోగించుకొనేందుకు చైనా కైరోకు ఆకర్షణీయమైన ప్రతిపాదనలను చేసింది.

మిగ్ ఫైటర్ విమానాల కోసం వినియోగించే ఇంజన్ల తయారీలో అనుభవం కల విమానాల తయారీ నిపుణుల ద్వారా ...

లండన్‌నుంచి అయూబ్‌ఖాన్ ప్రయాణం

బుధవారంనాడు జాన్సన్‌తో సంప్రదింపులు

ఉక్కు ఫ్యాక్టరీ స్థలం: త్వరలోనే నిర్ణయం

విశాఖపట్నంలో శాస్త్రి ప్రకటన

విశాఖపట్నం, డిసెంబరు 12:

ఐదవ ఉక్కుకర్మాగారం విషయంలో కేంద్రం జాగు చేయక నిర్ణయం తీసుకొనగలదని ప్రధాని శ్రీ లాల్ బహదూర్ నేడు యిక్కడ ప్రకటించారు.

స్థలనిర్ణయ విషయం ప్రస్తావించి ఆయనయింకా ఇలా అన్నారు: "కేంద్రప్రభు... దేశం మొత్తంమీద పరిశీలించి చూస్తే విశాఖపట్నంలో దీని స్థాపన ఆర్థికంగా అంత...

డిసెంబర్ 15 నాడు 2 ని॥ల నిశ్శబ్దం

పొట్టి శ్రీరాములుకి శ్రద్ధాంజలి

డాంగే స్వల్ప అస్వస్థత

అమెరికాతో యుద్ధం: చైనా సన్నద్ధత

పెకింగ్, డిసెంబర్ 12:


అమెరికా కనుక తనపై యుద్ధం రుద్దినట్లయితే, దానిని ఎదుర్కొనేందుకు తాను పూర్తిగా సమాయత్తమై వున్నట్లు చైనా నిన్న ప్రకటించింది.

కొర్గునంలో పెంచాలని విజ్ఞప్తి

మధ్యపయస్కురాలి విరాళం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 12: ఈ వే...



(ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి (కుడివైపు) సోమవారం ఢిల్లీ విజ్ఞాన భవన్‌లో జరిగిన జాతీయ రక్షణ మండలి సమావేశంలో ప్రసంగించుచున్నప్పుడు తీసిన ఫోటో.

రు. 40 లక్షల మేరకు చేనేత సరుకు నిల్వ

ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెస్ ఆందోళన

తిరుపతి, డిసెంబరు 12: రు 40 లక్షల విలువగల సరుకు నిల్వఉండిపోయినందున చేనేత సహకార సంఘాలు, మద్రాస్ బ్లీడింగ్ ఉత్పత్తిదార్లు ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితిపై ఇటీవల ఇక్కడ జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెసు కార్యవర్గం తీవ్ర ఆందోళనను వ్యక్తం చేసింది.

అమెరికానుండి ఖచ్చితమైన ఆర్డర్లు లేనందున ఎగుమతిదార్లు సరుకును తీసుకోనందున ఈ పరిస్థితికి కారణంగా భావిస్తున్నారు.

"బ్లీడింగ్ మద్రాస్" విల్లలు కొనటం [illegible] ఆంధ్రా చేనేత సహకార సంఘాలకు పిలుపు ఇవ్వటం [illegible] పరిస్థితి ఉన్నట్లు కార్యవర్గం తెలియజేసింది.

ప్రభుత్వం కేంద్ర సంఘానికి వడ్డీ లేకుండా రు 30 లక్షలు అప్పు ఇవ్వాలని అమెరికా, తదితర దేశాల మద్రాస్ బ్లీడింగ్ ఎగుమతివల్ల, వచ్చే నష్టాన్ని భరించటానికి అంగీకరించాలనీ, ఉత్పత్తిదార్లకు సహాయం చేయుటకేకాక, అమూల్యమైన విదేశీ ద్రవ్య ఆర్జన నిమిత్తం కూడా ఈ సహాయం చేయాలని తెలియజేశారు.

సమావేశానికి శ్రీ తాళ్లకోటి వీరయ్య అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ప్రగడ కోటయ్య, బి. వీరభద్రరావు, ఆర్. జగన్నాధరావు, డి. రమాకాంతారావు, కె. బసవరాజు సమావేశానికి హాజరైన వారిలో ఉన్నారు.

అమెరికా తదితర దేశాలలో బ్లీడింగ్ మద్రాస్ రకపు చేనేత వస్త్రాలకు వ్యాపారాన్ని కాపాడటానికి పరిశీలించే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెస్ వెంటనే ఒక ప్రతినిధి వర్గాన్ని పంపాలని మరొక తీర్మానం ద్వారా కోరారు.

చేనేత పరిశ్రమ అభివృద్ధి నిమిత్తం 1966—67 సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్లో కనీసం రెండుకోట్ల రూపాయలు కేటాయించాలనీ, ప్రభుత్వం ఉద్దేశించిన రు 65 లక్షలు 1966—67 లో చేనేత సహకార సంఘాలకు ఇవ్వవలసిన రిబేటు మొత్తానికే చాలదని చేనేత కాంగ్రెస్ కోరింది. [illegible]



[illegible] విద్యార్థికి మైసూర్ గవర్నర్ శ్రీ వి. వి. గిరి [illegible] దృశ్యం. [illegible] డా. రాధాకృష్ణన్ కూడా వున్నారు.

లడఖ్ రంగంలో చైనా అతిక్రమణలు

భారత్ నిరసన

న్యూఢిల్లీ, డిసెంబర్ 12 : లడక్ రంగంలోని 20 కిలోమీటర్ల నిస్సైనిక మండలంలో చైనా సేనలు ప్రవేశం, వాస్తవాధీన రేఖను చైనీస్ దళాలు అతిక్రమించే చర్యలు వెంటనే నిలిపివేయ వలసిందిగా చైనా ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం కోరింది.

నేటిక్కడ చైనా రాయబార కార్యాలయానికి భారత ప్రభుత్వం ఒక పత్రం అందచేస్తూ, డిసెంబర్ 2—9వ తేదీల మధ్య లడక్ రంగంలో వాస్తవాధీన రేఖకు 20 కిలోమీటర్ల నిస్సైనిక మండలాన్ని చైనా సేనలు 11 సార్లు అతిక్రమించిన సంఘటనలను చైనా ప్రభుత్వ దృష్టికి తెచ్చింది.

చైనా సేనలు కావాలని చేసిన ఈ చర్యలపట్ల భారత ప్రభుత్వం తీవ్ర నిరసన తెలుపుతూ, వీటిని వెంటనే నిలిపివేయాలని చైనా ప్రభుత్వాన్ని కోరింది.

గత కొద్ది రోజులలో 30 మంది చైనా సైనికులు దేప్ చాక్ వద్ద గల భారత పోలీసు కేంద్రం సమీపంలో కేంద్రీకరించి ఉన్నారని, వారు తేలికరకం ఆయుధాలతో కాల్పులు సాగిస్తూ, నిస్సైనిక మండలంలో కవ్వింపు చర్యలు సాగిస్తున్నారని ఈ పత్రం పేర్కొన్నది.

—o:o—

పాక్ చే 116 సార్లు యుద్ధవిరమణ ఉల్లంఘన

మండలికి భారత్ ఫిర్యాదు

సమితి కార్యాలయం, డిసెంబర్ 12: పాకిస్తాన్ యుద్ధ విరమణ ఉల్లంఘించిన 116 సంఘటనలతో కూడిన జాబితాను భద్రతామండలికి భారత్ అందజేసింది.

భారత ప్రతినిధి శ్రీ జి. పార్థసారథి ఒక లేఖ వ్రాస్తూ, ఈ యుద్ధ విరమణ ఉల్లంఘనలు నవంబర్ 30 డిసెంబర్ 4వ తేదీల మధ్య జరిగినట్లు తెలిపారు.

నెల్లూరు తీరంలో వాయుగుండం

కోస్తా జిల్లాలలో భారీ వర్షం పడే సూచన

మద్రాసు, డిసెంబరు 12: నెల్లూరుకు తూర్పుగా 800 కిలోమీటర్ల దూరంలో బంగాళఖాతంలో నేడు వాయుగుండం ఏర్పడినదని, ఇక్కడి వాతావరణ పరిశోధకా కేంద్రం వారు ప్రకటించారు.

దీని ఫలితంగా ఆంధ్రప్రదేశ్‌లో కోస్తా జిల్లాలలో గంటకు 150 మైళ్ళ వేగాన ప్రచండ వాయువులు వీయగలవని, భారీ వర్షాలు కురియవచ్చునని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

✱ ✱ క్రీడారంగం ✱ ✱

విజ్జీట్రోఫీ క్రికెట్

ప్రతిఏటా నిర్వహణకు సంకల్పం

లక్నో, డిసెంబర్ 12: రంజీట్రోఫీ, దులీప్ ట్రోఫీ మాదిరిగానే విజయనగరం మహారాజకుమార్ స్వర్గీయ డాక్టర్ విజయ స్మారకార్థం 'విజ్జీట్రోఫీ' ఏర్పాటు చేసి ప్రతి ఏడాది దానికోసం క్రికెట్ పోటీలు నిర్వహించడానికి సంకల్పించటం. ఇందుకు సంబంధించిన ఒక ప్రతిపాదన గురించి నేడు బొంబాయిలో జరిగే క్రికెట్‌కంట్రోలుబోర్డు సమావేశంలో చర్చిస్తారు.

విజ్జీ స్మారకార్థం క్రికెట్ పోటీలను నిర్వహించడానికి పెక్కు సంస్థలు ఉత్సుకంగా వున్నాయని బోర్డు వర్గాలొకరు ఇక్కడ తెలిపారు. లక్నోవేట విజ్జీ పేరిట ట్రోఫీని ఏర్పాటుచేసి జోనలు, లంకర్జాతీయ స్థాయిలో క్రికెట్ పోటీలు నిర్వహించడం సముచితంగా వుంటుందని ఆయన అన్నారు.

ఇది ఇలా వుండగా విజ్జీ స్మారకార్థం వారణాసిలో క్రికెట్ పోటీ ఏర్పాటు చేయడానికి వారణాసి క్రికెట్ సంఘం నిర్ణయించింది.

170 పరుగులకు హైదరాబాద్ ఆలౌట్

హైదరాబాద్, డిసెంబరు 12: [illegible] రంజీట్రోఫీ క్రికెట్ పోటీలో మొదటి రోజుగా నిన్న హైదరాబాద్ జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో 170 పరుగులకు ఔట్ అయింది.

ఆ తర్వాత మైసూరు జట్టు ఆటను ప్రారంభించి నిన్న సాయంకాలానికి ఒక వికెట్ నష్టానికి 105 పరుగులను సాధించింది.

స్కోరు వివరాలివి:

హైదరాబాదు: వెంకటేశ్—0, అబిద్‌అలీ, 36, అబ్బాస్ అలిబేగ్—18, నవాబ్ పటౌడి—16, జయసింహా—46, హబీబ్ అహ్మద్—2, మహేంద్రకుమార్ — 17, హిద్‌యార్‌ఖాన్—11, ముజహర్ అలీబేగ్—10, కృపాల్‌సింగ్— 6, జైరామ్—2, అదనపు పరుగులు—6, మొత్తం—170. మైసూరు: రాజగోపాల్—43, కృష్ణమూర్తి (బ్యాటింగ్)—39, కుందేరన్ (బ్యాటింగ్)—17, అదనపు పరుగులు—6, మొత్తం 105.

ఆంధ్రపై మద్రాసు విజయం

[illegible], డిసెంబర్ 12: దక్షిణ మండలం రంజీ ట్రోఫీ క్రికెట్ పోటీలో మద్రాసు జట్టు నేడు ఆంధ్ర జట్టును 188 పరుగుల తేడాతో ఓడించింది.

తుది స్కోరు; మద్రాసు మొదటి ఇన్నింగ్స్ — 207 పరుగులు; రెండవ ఇన్నింగ్స్—అయిదు వికెట్లకు 212 పరుగులు (డిక్లేర్.)

ఆంధ్ర మొదటి ఇన్నింగ్స్—108 పరుగులు, రెండవ ఇన్నింగ్స్—123 పరుగులు.

భవనాలపై ఖర్చు తగ్గింపు

ప్రధాని సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 11: రెండు మూడేళ్లపాటు భవనాల నిర్మాణానికి ఖర్చు తగ్గించి, ఇతర కార్యక్రమాలకు ఆ సొమ్ము వినియోగించాలని ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి రామచంద్రపురంలో భారీ విద్యుత్ పరికరాల కర్మాగారానికి ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

ఆయన ఈ ప్రసంగంలో ఇలా అన్నారు:—

ఇక్కడ నెలకొన్న ప్రాజెక్టు చాలా ప్రధానమైనది. అయితే విద్యుత్‌కోసం తీరవలసిన పరిశ్రమలు వృద్ధికావు. అందువల్ల విద్యుత్ అభివృద్ధికి చాలా ప్రధాన్యం యిస్తున్నాము. వ్యవసాయానికి విద్యుత్ తోడ్పడుతుంది. బావులలోని నీళ్ళు తోడటానికి గొట్టపు బావులకు కూడ ఉపయోగపడుతుంది. మన దేశంలో విద్యుత్ ఉత్పత్తి పెరిగినాడు ఇక్కడ మన మధ్యనున్నటువంటి మంత్రి డా. కె. ఎల్. రావు ఎంతో సంతృప్తి పొందుతారు. ఇందుకు ఆయన ఎప్పుడూ ఎక్కువడబ్బు అడుగుతూ వుంటారు. అది సహజంకూడ. యిక్కడ ఉత్పత్తి చేసేయంత్రాలను ఎన్నిటినయినా ఉపయోగించటానికి డా. రావు సిద్ధంగనే వున్నారు.

ఇక్కడ బాగానే భవనాలు కట్టారు. అసలు యిక్కడ ఏవిధా మేడల్లో భవనాలు లేవనుకోండి. 2, 3 యేళ్ళపాటు కట్టడాలమీద డబ్బు తగ్గించి పనులమీద పెంచాలి. సోవియట్ రష్యలాంటి దేశాలలో అలానే జరుగుతోంది. ఇది నా సూచన మాత్రమే. ఇక్కడ ఖాళీగావున్న స్థలాలపై కేంద్రప్రభుత్వమైనా పన్నుచెల్లించాలని ముఖ్యమంత్రి అన్నారు. కేంద్రప్రభుత్వం 4, 5 యేళ్ళ పాటు పన్నులకు ఆటవిడుపు యివ్వాలని కోరాలి. ఈ ప్రాజెక్టు ఫలితాలు పూర్తిగా వచ్చేదాకా యిక్కడ వేయదలచిన పన్నుకూడ ఆపే విషయం ముఖ్యమంత్రి ఆలోచించాలి."

గృహనిర్మాణ శాఖ పునర్వ్యవస్థీకరణ

కొందరికి ఉద్యోగాలు పోయే సూచన : నండా వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 12: కేంద్ర గృహవసతి, నిర్మాణ మంత్రిత్వశాఖను విభజించి సిబ్బంది [illegible] కేంద్ర హోం మంత్రి శ్రీ నండా [illegible] వెల్లడించారు.

80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన 'ఇంద్రప్రస్థ భవనం' [illegible] [illegible]

✱ ✱ ఆకాశవాణి ✱ ✱

[తెలుగులో వార్తలు : ఉ॥ 7; మ॥ 1.50: సా॥ 7.]

ఇంగ్లీషులో వార్తలు: ఉ॥8; మ॥ 1.30 సా॥ 6: రా॥ 9.

మంగళవారం; డిశెంబరు 14

హైదరాబాద్-ఎ

(405.5 మీ)

ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 ప్రాంజలి 7.30 కె. ఆర్. సుబ్రహ్మణ్యం 7.45 రాగ్ చర్చ 8.15 సంకీర్తనం 11.45 పాటశాలలకు.

మ. 12 30 కార్మికుల కార్యక్రమము 1 00 వనితావాణి 2 00 సుగమ సంగీత్ 2.20 సుబద్ధసంగీత్ 2.30 పాటశాలలకు

సా. 5.30 స్థానిక ప్రకటనలు 6.15 ప్రాంతీయవార్తలు 6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7.15 దీక్ష, ధరలు 7.30 సంగీత సమ్మేళన్ 9.30 సంగీత్ సమ్మేళన్ 11.05 జనగణమన.

హైదరాబాద్-బి

కడప (265.5 మీ)
విశాఖపట్నం (322.6 మీ)
సా. 5.30 నుండి రా. 9.30 వరకు

(89.42 మీ)

ఉ. 6.30 ఎ వలె 8.00 ఎ వలె. మ. 11.45 ఎ వలె 12.30 ఎ వలె 2.10 కె. ఆర్. సుబ్రహ్మణ్యం.

సా. 5.30 ఎ వలె 7.15 ఎ వలె 9.30 ఎ వలె 11.05 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తిరంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 ప్రాంజలి 7.30 [illegible] 7.45 [illegible] 8.30 [illegible]

మ. 11.45 పాటశాలలకు 12.05 గానసుధ 12.15 వార్తలు— వ్యాఖ్యలు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి.

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 లలితసంగీతం 6.05 పురాణకాలక్షేపం 6.15 ప్రాంతీయవార్తలు 6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7.15 దీక్ష 7.30 సంగీత్ సమ్మేళన్ 9.30 సంగీత్ సమ్మేళన్ 11.05 జనగణమన.

మద్రాస్ బి

(416.7 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.05 సి. ఎస్. రాజరత్నం 6.45 తుదిప్పాడల్‌గల్ 6.55 అటల్‌వాక్కు 7.00 సంగీతమంజరి 7.15 ఆ. వా. 7.30 సంగీతామృతం 8.15 రూపకం 9.15 చిదంబరం ఎస్., రాజారామన్ 10.15 మెల్లిసై 10.30 వివిధభారతిరిలే

మ. 12.00 కార్మికుల కార్యక్రమము 12.30 రాజలక్ష్మి, జయలక్ష్మి 1.00 మాదర్‌నిగప్పి 1.40 వాద్యగోష్ఠి 1.50 గీతమంజరి 2.00 ఆ. వా. 2.10 క్లారినెట్ 2.30 వివిధభారతిరిలే.

సా. 4.00 సంగీత్ సమ్మేళన్ 5.00 ప్రకటింపబడును 5.30 వీణ 6.05 ప్రాంతీయసెయిదిగల్ 6.25 నాటిక 6.45 వ్యవసాయదారులకు 7.15 ఆ. వా. 7.30 సంగీత్‌సమ్మేళన్ 9.15 చిత్రగానం 9.30 సంగీత్ సమ్మేళన్ 11.05 ప్రాంతీయ సెయిదిగల్ 11.10 వీణ 12.00 జనగణమన

మద్రాస్-ఎ

(211.3 మీ)

ఉ. 6.30 వందేమాతరం 6.35 ఎ వలె 6.45 ఎ వలె 7.15 రవీంద్రసంగీత్ 7.30 ఎ వలె

మ. 1.00 పాశ్చాత్య సంగీతం 2.00 [illegible]

సా. 5.30 పాశ్చాత్య సంగీతం 6.05 ఎ వలె 6.20 స్థానిక ప్రకటనలు 6.40 వీణ 7.15 [illegible] 7.30 [illegible] 8.00 [illegible] 9.30 పాశ్చాత్య సంగీతం 10.30 జనగణమన.

✱ ✱ దినఫలం ✱ ✱

నూతన వ్యవహారాలకు: డిసెంబరు 13 సోమవారం ఉదయం 9—00 గంటలవరకు తిథిమంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిదికాదు. 14 మంగళవారం తిథిమంచిది. నక్షత్రం మంచిదికాదు. ప్రయాణాలకు: డిసెంబరు 13 సోమవారం ఉదయం 9—00 గంటలవరకు తిథిమంచిది. తరువాత మంచిదికాదు. మధ్యాహ్నం 1—5 గంటలవరకు నక్షత్రం మంచిదికాదు. (సౌమ్యయోగం మంచిది) తరువాత సామాన్యం (ధ్వాంక్ష యోగం మంచిదికాదు) 14 మంగళవారం తిథిమంచిది. మధ్యాహ్నం 11—20 గంటలవరకు నక్షత్రం సామాన్యం (కాండంచ యోగం సామాన్యం) తరువాత మంచిదికాదు. (ధూమ్రయోగం మంచిదికాదు.) (వర్జ్యములు; దుర్ముహూర్తములు గమనించవలెను)

జన్మఫలం, డిసెంబరు 13: గ్రహబలం అనుకూలంగా ఉంది. ధనం ఉండగానే యిల్లు చక్కబెట్టుకోవాలి. అన్నట్లుగా, వృత్తి వ్యాపారాల్లో మీకు మున్ముందు లాభించగల వ్యవహారాల్లో చొరవ చూపించవలసిన సమయం. ఇదివరకు కొన్ని వ్యవహారాల చిక్కుల్లో ఉండి పోయిన డబ్బు యిప్పుడు చేతికి రాగల సూచనలు ఉన్నాయి. వ్యాపారంలో కొత్త వారిపోటీని యెదుర్కోవలసి వస్తుంది. వృత్తిలో నూతన విషయాలను తెల్సుకొంటారు. ఉద్యోగంలో అనుకూలమైన మార్పులు వస్తాయి. స్వల్ప అనారోగ్యం చేయవచ్చును. కుటుంబ సంతోషం లభిస్తుంది. సాహిత్య కళా రంగాల్లో నూతన గౌరవాన్ని పొందగలరు. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కావచ్చును.

13-12-1965 సోమవారం

(శక సం. 1887 మార్గశిరమాసం 22)

మేషం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు [illegible]

వృషభం

[illegible]

మిథునం

[illegible]

కర్కాటకం

[illegible]

సింహం

వృత్తి వ్యాపారాల్లో ఉదయం వ్యయ ప్రయాసలకు గురికాగలరు కాని సాయంత్రానికి అనుకూల పరిస్థితులు యేర్పడతాయి. అధిక వ్యయం జరగడంవలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. మఖా నక్షత్ర జాతకులకు మాత్రం సాయంత్రం అనుకూలంగా ఉండదు.

కన్య

వ్యాపారాల్లో ముఖ్యమైన పనులు ఉదయమే పూర్తి చేయడం మంచిది. ఉద్యోగంలో కొంతమంది గోప్యస్తులు మీ మీద దుష్ప్రచారం చేయగల ప్రమాదం ఉంది. హస్త నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే సాయంత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

తుల

వ్యాపారంలో మీ ఆలోచనలు మీకే కాకుండా మీ మిత్రులకు కూడా లాభదాయకంగా ఉంటాయి. ప్రయాణాలు శ్రమపడి ఫలిస్తాయి. రాజకీయ నాయకులకు మంచి సమయం. స్వాతీ నక్షత్ర జాతకులు మాత్రం సాయంత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృశ్చికం

రావలసిన డబ్బు మీద ఆధారపడి భారీ వ్యవహారాలకు పూను కోవడం తగదు. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. జ్యేష్ఠ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే సాయంత్రం బాగుంటుంది.

ధనుస్సు

ఈరోజు ఉదయం కూడా బాగా ఉండదు కాని సాయంత్రానికి కొంచెం అనుకూలత లభిస్తుంది. ఉద్యోగంలో మీ మంచి తనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. ఆరోగ్యం బాగానే ఉంటుంది. మూలా నక్షత్ర జాతకులకు మాత్రం సాయంత్రం అనుకూలంగా ఉండదు.

మకరం

వృత్తి వ్యాపారాల్లో ఆందోళన కలిగించే పరిస్థితులు ఏర్పడుతాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. శ్రవణ నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే సాయంత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కుంభం

ప్రయత్నించిన ప్రతి పనీ సులువుగానే నెరవేరుతుంది కాని ఫలితం మాత్రం సంతృప్తికరంగా ఉండదు. కుటుంబ సంతోషం లభిస్తుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. పూర్వాభాద్రా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

మీనం

ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలకు లొంగిపోవడంవలన శ్రమకు గురి కాగలరు. ఎవరితోను వాద ప్రతి వాదాలకు దిగడం మంచిదికాదు. పుణ్యకార్యాలు చేస్తారు. ఉత్తరభాద్రా నక్షత్ర జాతకులు సాయంత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

— మహేష్.

బాన్‌కు సొంత అణ్వస్త్రాలు

తాము పట్టుబటడ లేదని ఎర్‌హార్డ్ ప్రకటన

బాన్, డిసెంబర్ 12 : సొంత అణ్వస్త్రాలు కావాలని పశ్చిమ జర్మనీ పట్టుబట్టడం లేదని, కాని పశ్చిమ ఖండం రక్షణలో మిత్ర రాజ్యాలతో సన్నిహితంగా సహకరించాలని మాత్రం అభిలాషిస్తున్నదని ఛాన్సలర్ లుడ్విగ్ ఎర్‌హార్డ్ నిన్న ప్రకటించారు.

ఐరోపాలో ఆధిపత్యం చెలాయించాలని, పశ్చిమ జర్మనీ భావిస్తున్నట్లుగా రష్యా చేసిన ఆరోపణను శ్రీ ఎర్‌హార్డ్ త్రోసిపుచ్చారు.

జర్మనీ తూర్పు సరిహద్దు పొడవునా దాదాపు వేయి రాకెట్లు అమర్చబడి ఉన్నాయని, ఇది తనకు ప్రమాదకరంగా పశ్చిమ జర్మనీ అభిప్రాయ పడుతోందని, అందుచేతనే, సొంత రక్షణ వ్యవస్థ ఉండాలని అది కోరడంలో తప్పేమీలేదని ఆయన అన్నారు.

—:o:—

మధురలో నేపాల్ రాజు

మధుర, డిసెంబరు 12: నేపాల్ రాజా మహేంద్ర, ఆయన సతీమణి రాణి రత్న నేటి ఉదయం తిరువేంద్రం నుంచి ప్రత్యేక విమానం మీద ఇక్కడకు వచ్చారు. మద్రాసు మంత్రి శ్రీ కక్కన్, మధుర పురపాలక అధ్యక్షులు శ్రీ రామకృష్ణన్ ప్రభృతుల రాజదంపతులకు స్వాగతం చెప్పారు. వారు ఇక్కడ నుంచి రామేశ్వరం వెడతారు.

—o:o—

పంజాబ్‌లో తిరిగి పెక్కుమంది అతివాద కమ్యూనిస్టుల అరెస్టు

చండీఘర్, డిసెంబర్ 12 : హైకోర్టు ఉత్తర్వును పురస్కరించుకొని మొన్న విడుదల చేయబడిన అతివాద కమ్యూనిస్టులలో పెక్కు మందిని పంజాబ్ ప్రభుత్వం తిరిగి నిన్న అరెస్టు చేసింది.

—o:o—

చికాగో, డిసెంబర్ 12 : నిన్న రాత్రి ఇక్కడొక క్లబ్‌లో అగ్ని ప్రమాదం సంభవించి కనీసం 12 మంది మరణించారు. మరి 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. [illegible] క్లబ్ హాలులో గ్యాసోలిన్ పోసి అగ్గిపెట్టెతో నిప్పు అంటించడం [illegible] ఒక వ్యక్తి [illegible]

ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు నోటిఫికేషన్

1966 మార్చిలో జరుగవలసియున్న మెట్రిక్యులేషన్ పరీక్ష 7 మార్చి 1966 తేదినుండి ప్రారంభమగునని తెలుపబడుచున్నది. [illegible]

(సం) [illegible]

తాడిపత్రి మున్సిపాలిటీ, తాడిపత్రి టెండరు నోటీసు

[illegible] రు.6000 ల [illegible] 20-12-65 [illegible] 4—00 గంటలవరకు [illegible] రూ. 1—00 [illegible]

(సం) సి. నరసారెడ్డి, [illegible]

ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ

[illegible]

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డు టెండరు నోటీసు

టెండరు స్పెసిఫికేషన్ నెం: [illegible] 1965—1966 [illegible] అందుకొనుటకు ఆఖరు తేది 31.12.65 మధ్యాహ్నము 3—00 గంటలు.

జె. కృష్ణాచార్,
సూపరింటెండింగ్ ఇంజనీరు.
ట్రాన్స్‌మిషన్ లైన్‌కన్‌స్ట్రక్షన్ సర్కిల్, కడప.

తంతి : Tralicon ఫోన్ : 221&225

పబ్లిక్ నోటీసు

1965 సంవత్సరము [illegible] V. [illegible] & R. [illegible]

[illegible]

ప్రకటన

[illegible]

మచిలీపట్నం మునిసిపాలిటీ - టెండరు నోటీసు

[illegible] డి. 24—12—1965 తేది 3—00, గం.ల వరకు మునిసిపల్ ఆఫీసులో సెక్రటరీ మరియు ప్రత్యేకాధికారిగారిచే గాని వారివల్ల అనుమతి పొందిన వారిచేగాని స్వీకరించబడును. రాబడిన టెండర్లు అదే రోజు 3—30 గం. లకు హాజరుగా నున్న టెండరు దార్లు లేక వారి ప్రతినిధుల సమక్షమున పురపాలక సంఘం కార్యాలయమున తెరువబడును. యే కారణము లేకయే ఒకటిగాని లేక మొత్తము టెండర్లను అంగీకరించుటకు లేక నిరాకరించుటకు కార్యనిర్వాహక సంఘము వారికి లేక పురపాలక సంఘము వారికి అధికారము కలదు. టెండరు ఫారములు 1కి రూ. 2—04ల చొ. పురపాలక సంఘ ఖజానాలో చెల్లించి ఇంజనీరుగారి ఆఫీసు నుండి డి. 23—12—65వ తేదిగాని లేక ముందు గాని ఆఫీసు పనివేళలలో పొందవలెను. ధరావతుసొమ్ము మునిసిపల్ ఖజానాలో రొఖముగా చెల్లించి రసీదును టెండరుతో జతపర్చవలెను. పై షరతులకు విరుద్ధముగా రాబడిన టెండర్లు నిరాకరించబడును. ఇతర వివరములు మునిసిపల్ ఇంజనీరు గారి ఆఫీసు నుండి పొందవలెను.

వ. నెం.	పని వివరము.	అంచనా మొత్తం రూ.	ధరావతు మొత్తం రూ.	పని పూర్తి చేయు కాలము
1.	5 తారు రోడ్ల పనులు	39,714	1,985	1966 మార్చిలోగా
2.	మాతాశిశు సంరక్షణ కేంద్రములో ట్రాక్టరు షెడ్డు నిర్మించుట.	5904	295	డిటో
3.	మాతాశిశు రక్షణ కేంద్రమునకు వెల్ల మెరుగు చేయుట.	2391	120	డిటో
4.	ఇంగ్లీషుపాలెం స్కూలుకు పెంకుటి కప్పు వేయుట.	1995	100	డిటో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - నోటిఫికేషన్

ఎలెక్ట్రికల్ ఇన్‌స్పెక్టరేట్ సబ్ డివిజనల్ కార్యాలయముల ఏర్పాటు విషయమై ప్రకటన

రీజనల్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్, ఆంధ్రప్రదేశ్, (ఈస్ట్), కర్నూలు వారి కంట్రోలుకు లోబడి ఆంధ్రప్రాంతములో విశాఖపట్నం, విజయవాడ, చిత్తూరు మరియు కర్నూలునందున్ను, రీజనల్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్, ఆంధ్రప్రదేశ్ (వెస్ట్), హైదరాబాదువారి కంట్రోలుకు లోబడి తెలంగాణ ప్రాంతములో హైదరాబాదు, నిజామాబాద్ వరంగల్లునందున్ను ప్రధాన కార్యాలయములతో ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టరేట్ వారి సబ్‌డివిజనల్ కార్యాలయములు తెరువబడినవి. సదరు కొత్త కార్యాలయముల యొక్క అధికార ప్రాంతములు ఈ క్రింది విధముగా నుండును.

ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్, ఆంధ్రప్రదేశ్ (ఈస్ట్), కర్నూలు వారి అధికారము క్రింద				ఎలక్ట్రికల్, ఇన్‌స్పెక్టర్, ఆంధ్రప్రదేశ్ (వెస్ట్) హైదరాబాద్‌వారి అధికారము క్రింద		
విశాఖపట్నం,	విజయవాడ	చిత్తూరు	కర్నూలు	హైదరాబాద్	నిజామాబాద్	వరంగల్
[illegible] హవుస్, 20/328, హార్బర్‌రోడ్డు, విశాఖపట్నం—1	డోర్ నెం.27-14-17 రాజగోపాలాచారివీధి, గవర్నర్‌పేట, బకింగ్‌హామ్ పేట పోస్ట్, విజయవాడ—2.	డోర్ నెం. 367/2 కన్నూర్— బెంగుళూరు రోడ్డు, చిత్తూరు.	డోర్ నెం. 40/096, బుధవారపేట, కర్నూలు.	హెచ్ నెం. 3-5-910 హిమయత్ నగర్, హైదరాబాద్—29.	హెచ్ నెం. 10—1—49 నిజామాబాద్.	హెచ్ నెం. 15/290, ఎ. వి. వి. హైస్కూలు సమీపం, మట్వాడా, వరంగల్లు.
1. శ్రీకాకుళం 2. విశాఖపట్నం 3. తూర్పుగోదావరి	1 పశ్చిమ గోదావరి 2 కృష్ణా 3. గుంటూరు	1. చిత్తూరు 2. కడప 3. నెల్లూరు	1. కర్నూలు 2. అనంతపురం	1. హైదరాబాద్(హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలు కలిసి) 2. మెదక్ 3. మహబూబ్‌నగర్.	1. నిజామాబాద్ 2. ఆదిలాబాద్ 3. కరీంనగర్.	1. వరంగల్లు 2. ఖమ్మంమెట్టు 3. నల్గొండ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, హైదరాబాద్.

(సం) వి. పార్వతీశం,
చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్.



పాక్—భారత సరిహద్దుల్లో సాయుధదళాల ఉపసంహరణ విషయమై ఒప్పంద (ప్రతిపాదనలు?) రూపొందించేందుకు ఐరాస కార్యదర్శి నియమించిన బ్రిగేడియర్ జనరల్ మరాంబియో భారతసదాతి దళాధిపతి జనరల్ జె. ఎన్. చౌధురిని ఈ నెల 8 న న్యూఢిల్లీలో కలుసుకున్నప్పటి చిత్రం.

థయిలెండ్‌లో విప్లవానికి కమ్యూనిస్టులయత్నం

చైనా మద్దతు: రక్షణ మంత్రి వెల్లడి

బాంగ్‌కక్, డిసెంబర్ 12: కమ్యూనిస్టులు ఉత్తర వియత్నాంనుంచి, కమ్యూనిస్టు చైనా నుంచి కొంతమంది సైనికులను థాయ్‌లెండ్‌కు పంపించారని డానికి థాయ్ ప్రభుత్వం దగ్గర 'ఖచ్చితమైన ఆధారాలు' వున్నాయని దేశీయ, రక్షణ వ్యవహారాల శాఖామంత్రి జనరల్ ప్రఫాస్ చారుసయితీన్ ఇక్కడ ప్రకటించారు.

వీలయిన వెంటనే, అంటే తొలిఅవకాశం లభించగానే థాయ్‌లెండ్‌లో ప్రవేశించవలసిందిగా, లావోస్ వెళ్ళిన కమ్యూనిస్టు సైనికులకు ఉత్తర్వులు జారీఅయినవని ఆయన తెలిపారు.

చౌ ఎన్ లై పథకం అని చెప్పబడుతున్న కమ్యూనిస్టు చైనా పథకాన్ని గురించి జనరల్ ప్రఫాస్ విశదీకరిస్తూ దీనిని గురించి థాయ్ ప్రభుత్వానికి పూర్తిగా తెలుసునని, దీనిని ఎదుర్కొనడానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

దశలవారీగా విద్రోహ చర్యలను నిర్వహించడమే ఈపథకంలక్ష్యమనిఆయనఅన్నారు.

థాయ్‌లెండ్‌పై చర్యను తీసుకో గలమని చైనా మూడు నెలల క్రితమే ప్రకటించినదని, అప్పటినుంచి కమ్యూనిస్టుల కార్యకలాపాలుపెచ్చుపెరుగుతున్నాయనిఆయన తెలిపారు.

థాయ్‌లెండ్‌లో కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటు చేయడం, ప్రజలను రహస్య ఉద్యమంలో విరివిగా చేర్పించడం కమ్యూనిస్టుల సంకల్పమని, కమ్యూనిస్టుల స్థావరాలన పూర్తిగా నిర్మూలించి వేయవలసిందిగ అధికారులకు తాము ఉత్తర్వు చేశామని ఆయన అన్నారు.

ఇదిలా ఉండగా మెకాంగ్ నది పొడవునా ముళ్ళతీగె కంచెను వేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని థాయ్ ఉపరక్షణ మంత్రి ఎయిర్ చీఫ్ మార్షల్‌దావీ చులాసాప్ పేర్కొన్నారు. పెకింగ్ రేడియో, థాయ్‌లెండ్‌లోని కమ్యూనిస్టు రేడియో చేసే ప్రచారాన్ని ప్రతిఘటించడం కోసం 100 కిలోవాట్ల రేడియో కేంద్రాన్ని థాయ్ ప్రభుత్వం నెలకొల్పింది.

బంగారపు హారం

రు 8 లక్షల రొక్కం శాస్త్రికి ఎన్. టి. ఆర్. సమర్పణ

హైదరాబాద్, డిసెంబరు 11: రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో రక్షణ నిధి సేకరణ కృషిలో తమకు వచ్చిన బంగారపు ఉంగరాలతోను, బంగారం గొలుసుల తోను తయారు చేసిన దండను శ్రీ ఎన్.టి. రామారావు నేడిక్కడ ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి సమర్పించారు.

ఈ నిధి సమర్పణ నిమిత్తం శ్రీ రామారావు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

శ్రీ శాస్త్రికి రు. 8 లక్షల చెక్కును కూడా ఆయన సమర్పించారు.

సరిహద్దు ప్రాంతాలకు వెళ్ళి, జవాన్‌లకు వినోదం కల్పించవలసినదిగా తెలుగు చలన చిత్ర కళాకారులకు ప్రధాని సూచించారు.

ఈ మధ్య తాము ప్రఖ్యాత వ్యక్తిగానే ఉన్నప్పటికీ, సినిమా నటులు ఎప్పుడూ ఎక్కువ ప్రఖ్యాతి గలవారేనని ప్రధాని నవ్వుతూ అన్నారు.

చెప్పుకోతగ్గ మొత్తాన్ని యిచ్చినందుకు ఆయన కళాకారులను అభినందించారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ దక్షిణాదిలో శ్రీ రామారావు ప్రముఖ నటుడే కాకుండా, గొప్ప సంఘ సేవకుడని తెలిపారు. రాయలసీమ క్షామ సమయంలో శ్రీ రామారావు సేకరించిన నిధిని ప్రస్తావించి, అది ఎల్లకాలం ప్రజలవారికీ గుర్తుంటుందన్నారు.

రెవెన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి కూడా మాట్లాడారు.

సోమర్సెట్ మామ్ తీవ్ర అస్వస్థత

సెయింట్‌జేన్‌కప్ ఫెర్రట్ (ఫ్రాన్స్), డిసెంబరు 11—ప్రఖ్యాత నవలాకారుడు సోమర్సెట్‌మామ్ అపస్మారక స్థితిలో పడి వున్నట్లు, ఆయన స్థితి ఆందోళనకరంగా వున్నట్లు, అతని కార్యదర్శి ప్రకటించారు. ఆయనను ఆసుపత్రికి తీసుకునిపోయి యీ ప్రకటన చేశారు. శ్రీ మామ్ వయస్సు 91 సంవత్సరాలు.

రాజమండ్రిలో శాస్త్రికి ఘనస్వాగతం

(1 వ పేజీ తరువాయి)

ఇప్పుడు ప్రజలలో ఐక్యమత్యత అతి ముఖ్యం. ఇప్పుడే ప్రాదేశిక సమగ్రతను పరిరక్షించుకొనగలము అని శ్రీ శాస్త్రి ప్రకటించారు.

ఆంధ్రలో తనకు అందజేసిన బంగారపు మొత్తం దేశంలో మరే రాష్ట్రములోను ఇవ్వలేదు. ఇదే అతి పెద్ద మొత్తమని ప్రధాని తమ ప్రసంగంలో ప్రశంసించారు.

ప్రధాని ప్రయాణం చేస్తున్న విమానం కొద్దిగంటలు ఆలస్యంగా మధ్యాహ్నం 1—40 గంటలకు మధురపూడి విమానాశ్రయంలో దిగింది. ప్రధానితోబాటు ఆయన సతీమణి, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఆయన సతీమణి, కేంద్ర నీటిపారుదల మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు వచ్చారు. మరొక విమానంలో రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీతిమ్మారెడ్డి, న్యాయ శాఖామంత్రి శ్రీనరసింహారావువచ్చారు.

ప్రధాని బృందానికి కేంద్ర రక్షణ ఉపమంత్రి కర్నల్‌రాజు, రాష్ట్ర మంత్రులు శ్రీయుతులు తోట రామస్వామి, తానేటి వీరరాఘవులు, సన్మానసంఘం అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణరావు, మాజీ మంత్రులు శ్రీయుతులు వట్టాభిరామారావు, బిక్కిన వెంకటరత్నం డాక్టర్ నాగేశ్వరరావు, శ్రీ కొవ్వూరి గరాజు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ నరసింహారావు, ఉభయగోదావరి జిల్లాల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీయుతు కృష్ణంరాజు, బాపినీడు, స్థానిక శాసన సభ్యులు, శ్రీయుతులు పోతుల వీరభద్రరావు, బత్తిన సుబ్బారావు మొదలయినవారు స్వాగతం చెప్పారు.

విమానాశ్రయంలో ప్రధాని రాకకై చుట్టుపట్ల గ్రామాలనుండి వచ్చిన 10 వేలమంది గ్రామీణులు ఉదయంనుండి కాచుకొని వున్నారు. విమానాశ్రయంనుండి 9 మైళ్ళ పొడవునా- జిల్లా జడ్జి భవనంవరకు దారి కిరువైపులా వేలాది ప్రజలు గుమిగూడి ప్రధానికి,వారి బృందానికి జేజేలు చెప్పారు. తోరణాలు, జెండాలతో స్వాగత ద్వారాలను ఏర్పాటు చేశారు.

ప్రధాని సరాసరి రాజమండ్రి కాగితపు మిల్లుకు వెళ్లి అక్కడ 9500 గ్రాముల బంగారాన్ని, 11 వేల రూపాయల విరాళాన్ని స్వీకరించారు. ఈ విరాళాలు పోగుచేసి తమకు సమర్పించినందుకు ఆయన మిల్లు కార్మికుల నిర్వాహకవర్గాన్ని అభినందించారు.

అటు తరువాత జడ్జి భవనానికి ప్రధాని పరివారంతో వెళ్లి అక్కడ భోజనం చేశారు. ఆ భవనంలో బంగారం బాండ్లలో ఎక్కువగా పెటుబడి పెట్టిన వారిని ప్రధానికి పరిచయం చేశారు.

గోదావరిజిల్లాలోకల్లా ఎక్కువ బంగారాన్ని సమర్పించిన గ్రామం వేలంగి. సుమారు 10,000 గ్రాముల బంగారాన్ని ఆ గ్రామస్థులు ఇచ్చారు. బాండ్లగా గోదావరిజిల్లా జడ్జి 625 గ్రాముల బంగారాన్ని ఇచ్చారు. జిల్లాలోని స్టేటు బ్యాంకు బ్రాంచీలన్నీ శని వారము అర్ధరాత్రిదాకా, పనిచేసి ఉదయం నుండి వరుసలో నిలిచి ఉన్న ఖాతాదారులకు సేవచేశారు.

ప్రధాని శాస్త్రికి గోదావరి డెల్టా అభివృద్ధి సంఘం తరఫున ఒక నివేదిక సమర్పించబడినది. అందులో గోదావరి డెల్టా అభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటుచేసి కేంద్ర ప్రభుత్వం సగభాగం, రాష్ట్రప్రభుత్వం మిగతా సగభాగం చెల్లించి గోదావరిమీద ప్రాజెక్టులను పూర్తిచేయాలని ఆ విధంగా ఆహార కొరత పోగొట్టుకోగలమని సూచించారు.

అఖిలభారత షెడ్యూల్డు ప్రాంతాల తరపున శ్రీ కోదండరామయ్య ఒక నివేదిక సమర్పించారు. పట్టణ కాంగ్రెసు సమర్పించిన నివేదికలో రాజమండ్రిలో రైలు రోడ్డు బ్రిడ్జి నిర్మించాలని, విశాఖలో ఉక్కు కర్మాగారం నెలకొల్పాలని, గోదావరి బారేజి నిర్మించాలని, మధురపూడిలో శాశ్వత విమానాశ్రయం ఏర్పాటుచేయాలని కోరారు.

ప్రధాని శాస్త్రి అమెరికాయాత్ర బహుముఖ ప్రయోజనాలు

— పాటిల్ వివరణ

బొంబాయి, డిసెంబర్ 12: ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి అమెరికాలో జరుపనున్న పర్యటన మూలంగా భారతదేశానికి సహాయమే కాక, తగినంత మన్నన కూడ లభించగలదన్న ఆశాభావాన్ని రైల్వేమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు వ్యక్తం చేశారు.

"మన ప్రధాన మంత్రి అమెరికా వెళ్లి, మన ప్రజానీకానికి కావలసిన ఆహారం, దేశాభివృద్ధికి కావలసిన ధనం మాత్రమే కాక, తగినంత మన్నన కూడా పొందిరాగలరని నేను విశ్వసిస్తున్నాను." అని శ్రీ పాటిల్ ఇక్కడ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ వివరించారు.

అమెరికా నాయకులతో తాము ఇటీవల జరిపిన సమాలోచనలను ప్రస్తావించి, భారత్—పాక్ పోరాటం కారణంగా భారత దేశానికి సహాయం చేయడానికి అమెరికా విముఖంగా లేదన్నభావం పొరపాటని ఆయన చెప్పారు.

అమెరికా అందజేస్తున్న సహాయానికి ఎలాంటి రాజకీయ షరతులు లేవనీ, పి. ఎల్. 480 కార్యక్రమం క్రింద తాను సరఫరా చేసే ఆహార ధాన్యాలకు ఆ దేశం నాలుగు ప్రధాన షరతులు విధిస్తున్నదనీ, సహాయం పొందే దేశాలు ఆహారోత్పత్తి విషయంలో స్వయం సమృద్ధిని సాధించాలన్నది వాటిలో ఒకటనీ శ్రీ పాటిల్ వివరించారు.

ఆహారోత్పత్తి విషయంలో భారతదేశం స్వయం పోషకం కాగలుగుతుందన్న నమ్మకం అమెరికాకు కలుగటంలేదనీ, ఇప్పుడు సరఫరా చేస్తున్న ప్రమాణంతో 1970 నాటికి ఆహార ధాన్యాలు సరఫరా చేయ జాలమని ఆదేశం భారత్‌కు తెలియజేసిందనీ, తెల్పారు.

పి. ఎల్. 480 క్రింద భారత దేశానికి ఏ నెల కానెల ఆహార ధాన్యాలు సరఫరా అయ్యే ఏర్పాటు ఆరు మాసాల క్రితమే భారత్—పాక్ పోరాటానికి చాలా కాలం ముందే— జరిగిందని కూడా శ్రీ పాటిల్ చెప్పారు.

కేంద్ర పన్నులలో రాష్ట్రాలకు 750కోట్ల హెచ్చు వాటా

ఫైనాన్సు సంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, డిసెంబరు 11: నాలుగవ ఫైనాన్సు కమిషన్ రూపొందించిన పథకం ప్రకారం నాల్గవ ప్రణాళికా కాలంలో రాష్ట్రాలకు అదనంగా 750 కోట్ల రూపాయలు క్రింద పన్నులలో వాటా లభించగలదని తెలుస్తున్నది.

కేంద్ర ఎక్సైజు, 'ప్రత్యేక ప్రాధాన్యంగల వస్తువులపై' అదనపు ఎక్సైజు, ఎస్టేటు డ్యూటీల విషయంలో ఫైనాన్సు కమిషన్ చేసిన సిఫార్సులను అమలు చేయటానికై, ఉద్దేశించబడిన మూడు బిల్లులను రాజ్యసభలో, నేడు ప్రవేశపెడుతూ, పై అదనపు ప్రయోజనాన్ని, ప్రణాళికా శాఖా మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ వెల్లడించారు.

ఆంధ్రనుంచి ఆహార ధాన్యాల ఎగుమతి

తప్పదని ప్రధాని ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 11—దేశ అవసరాల దృష్ట్యా ఆంధ్ర ప్రదేశ్ తన ఆహార ధాన్యాలలో కొంత భాగాన్ని ఇతర రాష్ట్రాలకివ్వాలని ప్రధాని మంత్రి నేడిక్కడ చెప్పారు.

ఆంధ్రలోని కొన్ని ప్రాంతాలలో దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయని అంగీకరిస్తున్నాను. కాని అనేక ఇతర రాష్ట్రాలతో పోలిస్తే, ఆంధ్ర నేడు కూడా మంచి స్థితిలో ఉన్నదన్నారు.

ఆంధ్ర నాయకులు నిరాశను చెందరాదంటూ నేటి పరిస్థితులలో ప్రతి రాష్ట్రమూ దేశ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాలనీ, ఎవరికి వారు త్యాగాలు చేయాలని ప్రధాని అన్నారు.

నాగార్జున సాగర్

(1 వ పేజీ తరువాయి)

ఉత్పత్తి రెట్టింపు చేయగలరు.

"దేశంలోని పరిస్థితి దృష్ట్యా ఈ ప్రాజెక్టుకు అధిక ప్రాధాన్యం ఉంది. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే మొదటి దశలో అది 20 లక్షల ఎకరాలకు నీటి సరఫరా చేస్తుందని డాక్టర్ రావు నాతో చెప్పారు. రెండవ దశలో మరొక పదిలక్షల ఎకరాలకు నీరు సరఫరా చేస్తుందని చెప్పారు. కావున ఈ ప్రాజెక్టును పూర్తి చేసుకోవలసిన ప్రాముఖ్యాన్ని మనం అవగతం చేసుకోగలము. కావున ఈ ప్రాజెక్టును 4 వ ప్రణాళికా కాలంలో పూర్తి చేయాలని నేను సూచిస్తున్నాను. కార్మికులవల్ల ఎక్కువ పని జరుగుతుండడం నాకు ఆనందంగా ఉంది.

"ఈ ప్రాజెక్టు నిర్మాణంలో 30 నుంచి 40 వేలమంది కార్మికులు పని చేస్తున్నారు. ఈ మహత్తర కృషిలో నిమగ్నులైన ఇంజనీర్లు, టెక్నీషియన్లు, కార్మికులను నేను, అభినందిస్తున్నాను. (హర్షధ్వానాలు) ఈ గురుతర బాధ్యతను నిర్వహిస్తున్న వేలాది కార్మికులకు నా అభినందనలు.

దేశం విషమపరిస్థితిలో పయనిస్తున్నదని ప్రధానమంత్రి పేర్కొంటూ ఇలా అన్నారు: "క్లిష్ట పరిస్థితిని ప్రస్తుతం అధిగమించాము. మాతృదేశానికి గౌరవ ప్రదంగాక్లిష్ట పరిస్థితిని అధిగమించాము. (హర్షధ్వానాలు) మన సాయుధదళాలు అద్వితీయమైన విజయాన్ని సాధించాయి. ప్రస్తుతం యుద్ధ నిరమణ అమలులో ఉంది.

"భారత్‌కు, పాకిస్తాన్‌కు మధ్య ఇప్పుడు పోరాటం లేదు. పాకిస్తాన్ ఎత్తుగడలేమిటో మనకు తెలియదు. పాకిస్తాన్ శాంతిని కోరినట్లయితే దానిని పొందగలదు. పోరాటం కొనసాగించాలని మనం కోరడం లేదు. గౌరవ ప్రతిష్టలతో కూడిన శాంతిని మనం అభిలషిస్తున్నాము.మన మాతృదేశసమగ్రత,సర్వసత్తాక ప్రతిపత్తిలో ఇతర దేశాల జోక్యాన్ని సహించబోము. ఈ ప్రాంతంలోనివసించే ప్రజలు దేశంలోని ఇతర ప్రాంతాలవారితోపాటు, ఒక వ్యక్తిగా నిలిచి ఎట్టి సవాలునైనా ఎదుర్కొంటారని అనడంలో నాకెట్టి సందేహమూ లేదు. (హర్షధ్వానాలు)

"మీరు రక్షణ నిధికి ఉదారంగా విరాళాలు యిచ్చినందుకు, బంగారం బాండ్లలో పెట్టుబడి పెట్టినందుకు నా కృతజ్ఞత తెలియజేస్తున్నాను."

15 వందల మంది కార్మికులు జాతీయ పొదుపుపథకంలో సభ్యత్వం కోసం పెట్టుకొన్న దరఖాస్తులను ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి చీఫ్ ఇంజనీర్లు శ్రీ రంగనాధస్వామి శ్రీ వాసిరెడ్డిసూర్యనారాయణగారలకు అందజేశారు. ఈ పథకం క్రింద కార్మికుల జీతాల నుంచి 13 వేల రూపాయలు తగ్గించి ఇస్తారు. "జై హింద్" "జై జవాన్" "జై కిసాన్" అని జనసందోహం నినాదాలు చేస్తుండగా ప్రధానమంత్రి ప్రసంగం ముగించారు. ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డితో కలిసి రాజమండ్రి వెళ్లారు.

ముఖ్యమంత్రి ప్రసంగం

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నాగార్జునసాగర్ వద్ద ప్రధానమంత్రికి స్వాగతం చెబుతూ నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు సత్వరంగా నిధులు సమకూర్చినట్లయితే కృష్ణానది కింద 20 లక్షల ఎకరాలకు నీటి సరఫరా చేయగలదని రైతులను సంతోషపెట్టగలదని (?) పేర్కొన్నారు. స్వర్గీయ నెహ్రూ ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన ఇప్పటికి 10 ఏండ్లు అయింది. ఈ ప్రాజెక్టు ఫలితాలు ఒక్క ఆంధ్రకేగాక, యావద్దేశానికి లాభదాయకమని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ప్రజలకు ఆహారం, బట్ట, వసతి కలుగ చేయాలని ముఖ్యమంత్రి వివరించారు. యావత్తు జాతి ఒక్క వ్యక్తిగా నిలబడితే పాకిస్తాన్ గాని, చైనా గాని భారతదేశంపై దాడి చేయజాలవని ముఖ్యమంత్రి ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేశారు.

దేశరక్షణ నిధికి విరివిగా విరాళాలు యివ్వాలని, బంగారం బాండ్లలో పెట్టుబడి పెట్టాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి కోరారు.

చిన్న పొదుపుశాఖమంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య కార్మికులు పొదుపు చేసిన లక్షా 10 వేల రూపాయలను సమర్పించారు. కార్మికులు దేశరక్షణనిధికియిచ్చిన విరాళాలను శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రధానమంత్రికి సమర్పించారు. నాగార్జునసాగర్ మహిళా సమాజం వారు 2421 రూపాయలు రక్షణ నిధికి విరాళమిచ్చారు. బంగారం బాండ్లలో 23 గ్రాములు పెట్టుబడి పెట్టారు.

ప్రధానమంత్రికి ఘనస్వాగతం

విజయపురి (ఉత్తరం) డిసెంబర్ 12: ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, ఆయన సతీమణి శ్రీమతి లలిత శాస్త్రిగారలు ప్రత్యేక విమానంలో యీవాళ ఉదయం నాగార్జునసాగర్‌కు రాగానే వారికి ప్రజలు ఘన స్వాగతం ఇచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీకాసుబ్రహ్మానందరెడ్డి, ఆయన సతీమణి శ్రీమతి రాఘవమ్మ, కేంద్ర నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖమంత్రి డాక్టర్ కె. ఎల్. రావుగారలు ప్రధానమంత్రి వెంట వచ్చారు. విమానం అనుకున్న దానికంటే 45 నిముషాలు ఆలస్యంగా, 8.25 గంటలకు ఇక్కడకు వచ్చింది.

రాష్ట్ర నీటిపారుదల శాఖమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి పంచాయతీరాజ శాఖమంత్రి డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య, పురపాలక శాఖమంత్రి శ్రీ ఎస్. వెంకటరామానాయుడు, న్యాయశాఖమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డిగారలు ప్రధానమంత్రిని పుష్పమాలాలంకృతులనుగావించారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ కాసువెంగళరెడ్డి, గుంటూరుజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రొండానారపరెడ్డి, గుంటూరుజిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ మేదరాతి నాగేశ్వరరావు, శాసనసభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శాసనమండలి సభ్యుడు శ్రీ పెనిగళ్ళ సత్యనారాయణ, నల్గొండ జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఉరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి, గుంటూరు జిల్లా కలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి, నల్గొండ జిల్లా కలెక్టర్ శ్రీ టి. నారాయణమూర్తి, పోలీస్ డి. ఐ. జి. శ్రీ కళ్యాణరావు ప్రభృతులను, అనేకమంది అధికారం అనధికార ప్రముఖులను ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రధానమంత్రికి పరిచయం చేశారు. ప్రధానమంత్రికి పెక్కుమంది పుష్పహారాలు సమర్పించారు. విమానాశ్రయం వద్ద చేరిన జనసమూహాలు ప్రధానమంత్రికి జేజేలు పలికారు.

ముఖ్యమంత్రి, నీటిపారుదలమంత్రి వెంటరాగా ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి టూపులేని జీపులో నాగార్జునసాగర్ డామువద్దకు వెళ్లారు. అక్కడ డాము నిర్మాణంలో నిమగ్నమైన వేలాది కార్మికులను ప్రధానమంత్రి చూశారు. తర్వాత ఆయన కుడికాల్వ పనిని చూశారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి అంచనా వేసిన 139 కోట్ల రూపాయలలో 1965 నవంబర్ వరకు డామునకు, కాల్వలకు 90 కోట్ల రూపాయలవరకు వ్యయమైనది ఎట్లు ప్రధానమంత్రికి తెలియజేయబడినది. రాయి,కాంక్రీటు పని 84 శాతం పూర్తయింది. మట్టిపని64 శాతం పూర్తయింది. కొన్ని చోట్ల డాము 574 అడుగుల ఎత్తువరకు నిర్మాణం జరిగింది. చివరకు డాము 605 అడుగుల ఎత్తు నిర్మిస్తారు. కుడి కాల్వ మొదటి 57 మైళ్ళలో త్రవ్వకం పని సాగుతోంది. ఎడమ కాల్వమొదటి 75 మైళ్లలో త్రవ్వకం పని సాగుతోంది.

నాగార్జునసాగర్ సిబ్బంది రక్షణనిధికి 1,07,862 రూపాయల 92 పైసలు సమర్పించారు. బంగారం బాండ్లలో 1,05,835.35 గ్రాముల బంగారం పెట్టుబడి పెట్టారు. విమానాశ్రయంనుంచి విజయవిహార్‌కు మధ్య ఏడుమైళ్ల మార్గం పొడవునా కార్మికులు ప్రధానమంత్రికి జయజయ నినాదాలు చేశారు.

ప్రధానమంత్రికి హైదరాబాద్‌లో వీడ్కోలు

హైదరాబాదు, డిసెంబర్ 12: ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఒకరోజు ఇక్కడ గడిపిన అనంతరం నేటి ఉదయం బయలుదేరి విమానంలో నాగార్జునసాగర్‌కు వెళ్ళారు. ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి ప్రధానమంత్రి వెంట ఉన్నారు.

ప్రధానమంత్రి శ్రీ శాస్త్రికి బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్రమంత్రులు, నగర మేయర్, న్యాయమూర్తులు, పెక్కుమంది అధికారులు వీడ్కోలు ఇచ్చారు.


అస్సాం సరిహద్దుల్లో పాక్ కాల్పులు

షిల్లాంగ్, డిసెంబరు 11: అస్సాం—తూర్పు పాకిస్తాన్ సరిహద్దులలోని సిల్హెట్ ప్రాంతంపై పాకిస్తాన్ సేనలు తిరిగి కాల్పులు జరుపుతున్నాయి.


సుకర్నో ప్రకటన

జకర్తా, డిసెంబర్ 11: ఇండోనీషియా నుంచి కమ్యూనిజాన్ని తొలగించినట్లయితే ఇక ఇండోనీషియాయే ఉండదు అని అధ్యక్షుడు సుకర్నో నేడన్నారు.


ఆహారధాన్యాల ...



13-12-61 న 'క్రీస్తు రాజ్యం'లో చేరెను. ... నీ ఆత్మకు శాంతి ...



నేటి
రాత్రికే
ఉపవాసం



హైదరాబాద్ నగర విశిష్టత

ప్రధాని శాస్త్రి ప్రశంస

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 12: హైదరాబాద్ ఉత్తర దక్షిణ భారత దేశాలకు అనుసంధాననగరమని ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నిన్న అభివర్ణించారు. నగరవాసులకు ఆయన హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

నిన్న సాయంత్రం ఫతేమైదాన్‌లో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో మాట్లాడుతూ, ప్రధాన మంత్రి పై విధంగా పేర్కొన్నారు. ఫతేమైదానం ప్రజాబాహుళ్యంతో క్రిక్కిరిసి పోయింది. ప్రధాన మంత్రి ఈ సభలో ప్రసంగించడానికి రాగానే జనసందోహం "శాస్త్రి జిందాబాద్" అని దిక్కులు పిక్కటిల్లేటట్లు జయధ్వానాలు చేశారు.

హైదరాబాద్ మహోన్నత సంస్కృతి, రాజకీయ ప్రాముఖ్యం కల నగరమని ప్రధాన మంత్రి అన్నారు. ఇక్కడ మత ప్రసక్తి లేని లౌకికవిధానం ప్రాతుకుపోయిందని శ్రీ శాస్త్రి వివరించారు. మద్రాసువలె గాక, తాను ఎప్పుడు హైదరాబాద్ వచ్చినా ప్రజల నుద్దేశించి హిందీలో మాట్లాడాలని అభిలషిస్తానని, మద్రాసులో ఇంగ్లీషులో ప్రసంగించడం వినా గత్యంతరం లేదని ఆయన పేర్కొన్నారు.

—:o:—

భారత్ శాంతి మార్గమే అనుసరిస్తుంది

అయూబ్‌కు శాస్త్రి స్పష్టీకరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 11: భారత దేశం ఎల్లప్పుడు శాంతి కోసమే పాటుపడుతోందనీ, భవిష్యత్తులో కూడా వివాదాలను శాంతియుతంగా నే పరిష్కరించుకొనడానికి ప్రయత్నించగలదనీ ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడు ఇక్కడ చెప్పారు.

"అందువల్లనే కొందరు వ్యతిరేకించినప్పటికి కచ్ వివాదాన్ని మంతనాలద్వారా పరిష్కరించుకోవాలని నేను భావించాను. భారత, పాకిస్తాన్ దేశాల మధ్యగల వివాదాల నన్నిటిని శాంతియుత సమాలోచనల ద్వారా పరిష్కరించుకొనవచ్చునని అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్‌కు నేను లండన్‌లో చెప్పాను. అయితే పాకిస్తాన్ బల ప్రయోగానికి పాల్పడింది. మనం మన సర్వ సత్తాక ప్రతిపత్తిని, స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకొనేందుకు పోరాడవలసి వచ్చింది" అని ప్రధానమంత్రి వివరించారు.

లుతు పురుల్లా ప్రాచ్య పరిశోధనా సంస్థ కార్యక్రమంలో మాట్లాడుతూ శ్రీ శాస్త్రి ఈ భావాలను వ్యక్తం చేశారు. కార్యక్రమం నేటి మధ్యాహ్నం రాజభవన్‌లో ఏర్పాటు అయింది. సంస్థ ప్రచురించిన రెండు పరిశోధనా గ్రంథాలను ప్రధానమంత్రి ఆవిష్కరించారు.



భారత విదేశాంగమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ ఈ నెల 7 వ తేదీన న్యూఢిల్లీలో ఆసియా ఉత్పత్తి సంస్థ పాలకమండలి సమావేశాన్ని ప్రారంభించారు. చిత్రంలో సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇషిరో హోషినావా (ఎడమవైపు చివర), అధ్యక్షుడు శ్రీ ప్యూర్ షనపురాపంద థాయ్‌లాండు (కుడినుంచి రెండవవారు) భారతపరిశ్రమలమంత్రి శ్రీ టి. ఎన్. సింగ్‌ను చూడవచ్చు.

బంగారం బాండ్లకు దేవాలయాల పెట్టుబడి

హైదరాబాద్‌లో ప్రధాన మంత్రికి 1 న్నర లక్షల గ్రాముల బంగారం సమర్పణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబరు 12: బంగారం బాండ్లలో పెట్టుబడి పెట్టేందుకుగాను, రాష్ట్రంలోని వివిధ దేవాలయాల పక్షాన, నిన్న ఇక్కడ రాజభవన్‌లో ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి 150 వేల గ్రాముల బంగారం సమర్పించబడినది.

తిరుమల తిరుపతి దేవస్థానం వారు పెట్టుబడి పెట్టిన 125 వేల గ్రాముల బంగారం కూడా ఇందులో చేరి వుంది.

బంగారం బాండ్లలో పెట్టుబడి పెట్టేందుకు పలువురు వ్యక్తులు కూడా ప్రధాన మంత్రికి బంగారం సమర్పించారు.

పుష్పగిరి పీఠాధిపతి అభినవోద్దండ విద్యానృసింహ భారతి స్వాములవారు నిన్న సాయంత్రం రాజభవన్‌కు స్వయంగా వచ్చి, తమ పీఠానికి చెందిన 2800 గ్రాముల బంగారాన్ని బంగారు బాండ్లలో పెట్టుబడికి ప్రధాని శ్రీ శాస్త్రికి సమర్పించారు. బంగారాన్ని అందజేస్తూ ఆశీర్వచనంతో ప్రధానికి మంత్రాక్షతలు ప్రసాదం అందజేశారు.

బాన్, డిసెంబర్ 11: తూర్పు జర్మనీ ఆర్థిక ప్రణాళిక మంత్రి డాక్టర్ ఎరిక్ ఏపెల్ తనకు ఇష్టంలేని సోవియెట్ వాణిజ్య ఒప్పందంపై విధిగా సంతకము చేయవలసి రావడంలో తనను తాను కాల్చివేసుకున్నాడని పశ్చిమ జర్మనీ ప్రభుత్వం ఒక ప్రకటనలో నేడు తెలియజేసింది.

38000 కాసులు

427000 గ్రాముల బంగారం బాండ్లకు నైజాంచే సమర్పణ

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 11: 427000 గ్రాములమేరకు బంగారు కాసులను (అష్రఫీలను) నైజాంనవాబు బంగారు బాండ్లకు మదుపు పెట్టనున్నట్లు ఆయన ప్రధాన మంత్రి శాస్త్రి హైదరాబాద్ వచ్చిన సందర్భంలో ఒక లేఖ ద్వారా తెలియజేశారు.

నైజాంనవాబు ఆర్థిక వ్యవహారాల సలహాదారు శ్రీ తారాపోర్‌వాలా ప్రధానికి యీ లేఖను అందజేశారు.

ఈ బంగారు కాసుల మొత్తం సంఖ్యలో 38000 ఉంటాయి.

ఇందులో 15 వేలకాసులదాకా చాలా అపురూపమైనవి ఉన్నాయి. చాలా పాతవి, మహామహులచేత ప్రతిష్ఠించబడిన కూడా ఉన్నాయి. కనీసం 55 లక్షల రూపాయల విలువ ఉంటాయి.

ప్రధానమంత్రి కోర్కెపైనే యీ నిర్ణయం నైజాం తీసుకున్నారని శ్రీ తారాపోర్‌వాలా చెప్పారు. ఈ విధంగా చేయడం వల్ల నైజాం తన బంగారు కాసులను తరతరాలుగా వస్తున్నవాటిని యిచ్చేసినట్లే. అంతేగాక యింతకన్నా ఏ వ్యక్తి దేశంలో యింత ఎక్కువ బంగారం బాండ్లకు యివ్వలేదు. ఈ కాసులను ఏ దేనా ఒక హైదరాబాద్ బ్యాంకుకు బాండ్లగా మార్చే నిమిత్తం పంపుతారు.

అణ్వస్త్రదాడినుంచి రక్షణ:

విబంధరాజ్యాలకు సమిష్టి హామీ: బ్రిటిష్ మంత్రి వ్యాఖ్య

భారత్‌తో చర్చలకు త్వరలో ఛాల్‌ఫంట్ రాక

టోకియో, డిసెంబరు 11: అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం సులభసాధ్యం కావాలంటే అణ్వస్త్రాలు పొందివుండని రాజ్యాలకు, ముఖ్యంగా భారత్‌వంటి విబంధరాజ్యాల భద్రతకు ఒక విధమైన హామీ యివ్వడం, ఏర్పాటు చెయ్యడం అవసరమని బ్రిటిష్ ప్రభుత్వంలో నిరాయుధీకరణ శాఖమంత్రి శ్రీ ఛాల్‌ఫంట్ నేడిక్కడ విలేఖరులగోష్ఠితో పేర్కొన్నారు.

నిరాయుధీకరణ, అణ్వస్త్రవ్యాప్తి నిరోధం వంటి ముఖ్యసమస్యలపై భారతప్రభుత్వంతో సంప్రతించేందుకు తాను త్వరలో భారత్ వెడుతున్నానని శ్రీ ఛాల్‌ఫంట్ వెల్లడించారు.

అణ్వస్త్రాలు పొందివుండని భారత్‌వంటి రాజ్యాలను అణ్వస్త్రాలు ఉత్పత్తిచెయ్యవలదూ అంటే అణ్వస్త్ర దాడినుంచి రక్షణకు హామీలను అవి కోరడం సమంజసమన్నారు. పాశ్చాత్య రాజ్యకూటమివైపు మొగ్గి వున్న జపాన్‌కు అటువంటి హామీలు యివ్వవచ్చు కాని భారత్ వంటి విబంధ రాజ్యాలకు విడిగా హామీ యివ్వజాలమన్నారు. అట్టి హామీ యిస్తే నాటి విబంధలక్షణం కళంకమవుతుందన్నారు. అందుచేత విబంధ రాజ్యాలకు ఉమ్మడిగా రక్షణ హామీ యివ్వవలసి ఉంటుందన్నారు. ఇటువంటి సమిష్టి రక్షణలో పాల్గొనేందుకు రష్యా అంగీకరించడంలేదు. కాబట్టి అది వేరొకసమస్యగా పరిణమించిందని చెప్పారు.

ఈ పరిస్థితులలో అణ్వస్త్రవ్యాప్తి నిరోధం ఒక సమస్యగాను, అణ్వస్త్రరహిత రాజ్యాల రక్షణ ఒక సమస్యగాను పరిశీలించాలన్నారు.

చైనా మరి పదిహేనేళ్ళలో కాని నిజమైన అణ్వస్త్ర రాజ్యం కాజాలదనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. చైనా పాల్గొనకపోతే అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక చట్టం ఫలప్రదం కాజాలదన్న వాదనతో ఆయన ఏకీభవించలేదు.

ప్రధానికి హైదరాబాద్ కాంగ్రెసు అధ్యక్షుని విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 11—నగర కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ యుద్రం సత్యనారాయణ నేడు ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రిని రాజభవన్‌లో చూశారు. 'ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో నగరంలో, అఖిలభారత కాంగ్రెసు మహాసభల సంఘం ఆదుగు జాడల్లో కొన్ని నిర్మాణాత్మకపు కార్యక్రమాలను చేస్తున్నాము''ని ప్రధానికి ఆయన నివేదించారు.

ఒక నివేదికను సమర్పిస్తూ ఆయన ప్రధానికి హైదరాబాద్ నగరప్రాముఖ్యం దృష్ట్యా "ఏ" తరగతి నగరంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.

మురికి వాడల నిర్మూలనం పట్ల అత్యంత శీఘ్రగతి చర్యలు తీసుకొనకపోతే ఆ సమస్య ప్రబలమవుతుందని ఆ విజ్ఞప్తి పత్రంలో నివేదించారు.

కంటోన్‌మెంట్ ప్రాంతాల హోదాను అప్‌గ్రేడ్‌చేయాలనీ, హైదరాబాద్ వి. హా. బల కేంద్రం స్థాపనకు అనువైనదనీ ఆ నివేదికలో కోరడం జరిగింది.

పరిశ్రమ విస్తరణ దృష్ట్యానే సిమెంట్‌పై కంట్రోలుతొలగింపు

లోక్‌సభలో టి. ఎన్. సింగ్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 11: వచ్చే నెల నుంచి అమలులోకి రాగల సిమెంటు ధర పెరుగుదల కేవలం పరిశ్రమ విస్తరణకే వినియోగపడుతుందని పరిశ్రమలమంత్రి శ్రీ టి. ఎన్. సింగ్ నిన్న లోక్‌సభలో ప్రకటించారు.

ఇక ఏణ్ణర్థంలోగా సిమెంటు కొరత తీరగలదన్న తమ గట్టి విశ్వాసాన్ని మంత్రి వెల్లడించారు. కంట్రోలు తొలగింపువల్ల పరిస్థితి బాగా మెరుగయ్యేట్లు చూడాలని తాము ఉత్పత్తిదారులకు చెప్పామని ఇందుకు ఒక ఏడాది గడువు కూడా ఇచ్చామని, వారు తమ మాట నిలబెట్టుకోలేకపోతే ఇకసిమెంటుపంపిణీ శాశ్వతంగా ప్రయివేటు రంగం ఆధీనం నుంచి తప్పించబడుతుందని కూడా స్పష్టం చేశారు.

కంట్రోలు తొలగింపును శ్రీయుతులు ఎస్. ఎం. బెనర్జీ, ఎస్. ఎన్. మిశ్రా విమర్శించారు. చర్చకు మంత్రి జవాబిస్తూ ఇంకా ఇలా అన్నారు;

"ప్రతి ఉత్పత్తిదారు పెరిగిన ధర నుంచి నికరంగా వచ్చే ఆదాయాన్ని వేరేఖాతాలో వేయాలి. దానిని విస్తరణ ఖర్చులకే వినియోగించాలి. సిమెంటు పంపిణీతో ప్రభుత్వవాణిజ్య సంస్థకు సంబంధం ఉండదు. క్రొత్త పద్ధతి విజయవంతమయినా విఫలమయినా పరిశ్రమకే ఆ బాధ్యత వదిలివేస్తున్నాం. కంట్రోలు తొలగింపు నిర్ణయానికి పోషణలు, లేక పారిశ్రామిక విధానంవంటి ప్రాతిపదిక సూత్రాలతో ఎంత మాత్రం సంబంధంలేదు.

"ధర పెంచేముందు అన్నీ జాగ్రత్తగానే ఆలోచించాలి. పరిశ్రమకు కనీసం 12 శాతం ప్రతిఫలమయినా వుండాలి. ఆ పైన వ్యాయమయిన మిగులు కనుపించాలి. అది ఇతర అవసరాలకు అనగా డివిడెండ్ చెల్లింపుల హెచ్చింపు వగయిరాలకు వినియోగం కారాదు.

"పంపిణీ ఏర్పాట్లు చేయించే ముందు సభ్యులను సంప్రతిస్తాను".

—:o:—

మూడు రాష్ట్రాల ముఖ్య మంత్రులతో ప్రధాని చర్చ

అహ్మదాబాద్, డిసెంబర్ 12: ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి ఈ నెల 14వ తేదీన ఢిల్లీలో గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో, ఆయా రాష్ట్రాలలోని ఆహార పరిస్థితిని గురించి చర్చలు జరుపుతారు.

గాంధి ఆస్పత్రి సిబ్బంది వితరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 12: గాంధి ఆస్పత్రి సిబ్బంది పక్షాన డాక్టర్ కె. భూషణరావు నిన్న ఇక్కడ రాజభవన్‌లో ప్రధాన మంత్రిని కలుసుకొని 5 ఉషా కుట్టుమిషనులు విరాళంగా సమర్పించారు. మరణించిన జవాన్ల సతీమణులకు ఈ మిషనులు అందజేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

శాంతి, సామరస్యాలే హిందూమతం ఆదర్శాలు

ప్రపంచ హిందూమహాసభలో రాష్ట్రపతి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 11: శాంతిసామరస్యాలతో జీవించే విధానాన్ని ప్రపంచానికి చాటిచూపవలిగిందిహిందూమతమని రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ నేడిక్కడ పేర్కొన్నారు.

హిందూమతంలో అనేక శతాబ్దాలుగావున్న అసంగతమైన, అసంబద్ధమైన పద్ధతులను తొలగించవలసిన అగత్యం కూడా ఉన్నదని రాష్ట్రపతి రాధాకృష్ణన్ తమ ప్రసంగంలో పేర్కొన్నారు. అవి మతంలో చొచ్చుకొని వచ్చినట్లున్నారు.

ఇక్కడ జరుగుతున్న ప్రపంచ హిందూ మహాసభలో డాక్టర్ రాధాకృష్ణన్ మాట్లాడుతూ, మత ప్రధాన లక్ష్యాలను ప్రజలు తు. చ. తప్పకుండా పాటించాలని, అప్రధానమైన వాటి గురించి పట్టించుకోనవసరం లేదని హితవు చెప్పారు.

ద్వారకాపీఠం శ్రీ శంకరాచార్యులవారు మహాసభకు అధ్యక్షత వహించారు. హిందూమతం విశిష్టత వైవిధ్యంలో ఏకత్వమని శంకరాచార్యులవారు తమ ప్రబోధంలో పేర్కొన్నారు. పొరుగు రాజ్యాలనుంచి ప్రమాదం పొంచివున్న ఈ సమయంలో భారతదేశంలో ఐక్యత ఇతోధికముగ ఇనుమడించవలెనన్నారు.

నిన్న ప్రారంభమైన ఈ మహాసభ నాలుగు రోజులపాటు జరుగుతుంది. హిందూ, బౌద్ధ, జైన సిక్కుమత ప్రతినిధులు, టిబెటన్‌లు మహాసభకు హాజరైనారు. నేపాల్, మలేసియా, కంబోడియా, లావోస్, వియత్నాం, దక్షిణాఫ్రికా, థాయిలెండ్, బర్మా, మారిషస్‌ల నుంచి వీరు వచ్చారు.

మలేసియా ప్రతినిధివర్గంవారు ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిని నేడు కలుసుకొని భారత్‌పట్ల మలేసియా మిత్రత్వం చిరకాలం ఉంటుందని అభయమిచ్చారు.

ముఖ్యమంత్రి కార్యక్రమం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 12: ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ఈ నెల 13 వ తేదీన ఉదయం 6 గంటలకు విశాఖపట్నం నుంచి ప్రధానమంత్రి ప్రత్యేక విమానంలో ఢిల్లీ వెడతారు. 14 వ తేదీన ఢిల్లీలో ఆహార మహాసభలో పాల్గొంటారు. 15 వ తేదీన రాజధానికి తిరిగి వస్తారు.

ముఖ్యమంత్రి తిరిగి ఈనెల 16 వ తేదీన బయలుదేరి తాడేపల్లిగూడెం వెడతారు. 18 న ధవళేశ్వరం, రాజానగరం, జగ్గంపేట, కత్తిపూడి, అన్నవరం, తుని పర్యటిస్తారు. మరునాడు విశాఖపట్నంలో రాణి చంద్రమణి దేవి బాలల ఆస్పత్రికి ప్రారంభోత్సవం చేస్తారు. తర్వాత రణస్థలం, చీపురుపల్లి, బొబ్బిలి పర్యటిస్తారు.

డిసెంబర్ 20వ తేదీన ఆయన సాలూరు, పార్వతీపురం, కుప్పం, పాలకొండ, శ్రీకాకుళంలోను, 21 వతేదీన నర్సకోట, టెక్కలి, కాశిబుగ్గ, మందసా, సోంపేట, ఇచ్ఛాపురంమీదుగానరసన్నపేట, కొమ్మసారయపల్లి పర్యటిస్తారు. 22 న గజపతినగరం, డొంకాడ, భోగాపురం, చిట్టివలస, విజయనగరం పర్యటిస్తారు.

23 వ తేదీన నర్సీపట్నం, అక్కవరపుకోట, పెందుర్తి, విశాఖపట్నం, కొప్పాక, యలమంచిలి, కాశింకోట, చోడవరం పర్యటిస్తారు. 24న తేదీ ఉదయానికి విజయవాడ వస్తారు. అక్కడ భారత ఉపరాష్ట్రపతిని కలుసుకుంటారు.

ఖార్టూమ్, డిసెంబరు 10: సూడాన్ రాజ్యాంగ సభ నిన్నరాత్రి, సూడాన్ కమ్యూనిస్టు పార్టీని నిషేధిస్తూ, అత్యధిక మెజారిటీతో ఒక శాసనం ఆమోదించింది.



SHBI-RF-85 TEL

Printed and Published for Nageswara Rao Estates Private Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3, Editor; S. Sambhu Prasad.
phone: Vijayawada 2667, 2660.